ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# పాయగా కాదు ప్రవాహంగానే- తెలంగాణ భావ కవిత్వం

డి.ప్రకాష్

పరిశోధక విద్యార్థి, ఉస్మానియా యూనివర్సిటీ

Received: 06/07/2026
Article Accepted: 03/08/2026
Published Online: 05/08/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.77

**పరిశోధన పత్ర సంక్షిప్తి:**

ఇవాళ్టికీ తెలంగాణా ఆధునిక సాహిత్యం లో భాగంగా , వరుసగా అన్ని కవితోద్యమాల పేర్లు ప్రస్తావన వచ్చినప్పటికీ, తెలంగాణ భావ కవిత్వం గూర్చి ఊసే ఎత్తారు, ఒకవేళ వచ్చినా తమది కానట్టుగా గాలికొదిలేస్తారు.పైగా తెలంగాణాలో భావ కవిత్వ నిర్మాణం జరిగిందా ? అని, తెలంగాణలో భావ కవిత్వం లేదని లేవదియ్యడం? అపప్రచారం చెయ్యడం! అబద్ధాలు అపోహలు ఇవన్నీ ప్రశ్నలు తెలంగాణ భావ కవిత్వం చుట్టూ అల్లుకున్నయి.అయితే ఈ ప్రశ్నలకు జవాబుగా తెలంగాణ లో భావ కవిత్వం ముమ్మాటికీ ఉందాని చెప్పడానికి ఈ వ్యాసం కేవలం పరిచయంగానే రాసింది. సీమాంధ్ర, కోస్తాంధ్ర లో వచ్చిన భావ కవిత్వాన్ని , ఇక్కడ సాహిత్య ప్రమాణాలతో బేరీజు వేయకూడదు. తెలంగాణ భావ కవిత్యానిది ఎప్పటికి వైవిధ్యమైన నడకే.తెలంగాణలో భావ కవిత్వం పాయగా కాదు ప్రవాహంగానే వచ్చింది అని చెప్పడం నా పరిశోధన వ్యాస ఉదేశ్యం.

**కీలక పదాలు**: తెలంగాణ భావ కవిత్వం,అపప్రచారం,భౌగోళిక స్థానికత,తొలుసురు,శంకించడం.

**పరిచయం:**

కాలం మారినప్పుడు సాహిత్యంలో రచనా సూత్రాలు మారడం అనివార్యం. మార్పుని కోరే భావాలు సాహిత్యంలో ప్రతిఫలించడం అంటే, సమాజ పురోగమనంలో ప్రజాస్వామిక ఆలోచన ప్రమాణాలు, పరిణామం చెందుతున్నాయని అర్థం చేసుకోవాలి. ఏ సమాజం అయినా, ప్రకృతి అయినా ప్రతిదీ అలాగే ఉండిపోదు, మారుతూ ఉంటుంది. ఆ మార్పులో భాగమైన మనిషి కూడా చైతన్యం పొందకుండా ఉండలేడు. ఇంగ్లీష్ రొమాంటిక్ కవిత్వ ప్రభావంతో వచ్చిన ఆధునిక కవితోద్యమం భావకవిత్వం. పద్య రచనా సౌష్ఠవం మీద, ప్రతిభాపాండిత్యం లేనిదే పైకిరావడానికి వీలులేని రోజులవి. ఐరోపా దేశాల్లో పారిశ్రామిక విప్లవానికి

హార్థిక ప్రతిబింబప్రాయంగా, మొదలెత్తిన కాల్పనికోద్యమ తాలూకూ, ప్రభావం ఇక్కడి కవులను, రచయితలను ఆకర్షించింది. తొలినాళ్ళలో పరిహాసానికి గుర్నై, పోనూ పోనూ కావ్య గౌరవాన్ని పొంది, ప్రాచీన సాహిత్య రీతులకి సీర్జరీ చేసింది భావ కవిత్వం. కఠిన ఛందస్సులతో సుదీర్ఘ వర్ణనలకు, అలంకారాలతో వాసనలద్దడంతో మునిగిపోయిన, ప్రాచీన కావ్య సిద్ధాంతాలకు మర్యాదలు చేయడం భావకవులకి బొత్తిగా నచ్చలేదు. ప్రబంధ కావ్యాల్లో ఉండే అశ్లీల సంయోగ వర్ణనలకు ఫుల్‌స్టాప్ పెట్టి, అలంకారాలని పరిత్యధించి , అనుభూతిని అందిపుచ్చుకుని, భౌతిక నైసర్గిక విషయాల నుండి అంతరంగ భావన వైపు అడుగులేస్తూ, స్వేచ్ఛా ప్రవృత్తితో గతానుగతకవిత్వాన్ని ధిక్కరించి, నడిచింది భావ కవిత్వం ప్రబంధాల కాలమంతా ఆధిపత్య బ్రాహ్మణీయ భావజాల వారసత్వ రచనల వాతావరణమే కొనసాగింది. పైగా ప్రబంధాలలో బ్రహ్మణులు, క్షత్రియులే హీరోలు, అస్పృశ్యులు కావ్య పాత్రలవడానికి అర్హత లేనివారు. మనుచరిత్రలో ప్రవరుడు బ్రాహ్మణుడు, ఇలా వరుసగా అన్ని ప్రబంధాలలోని పాత్రలు, చాతుర్వర్ణ వ్యవస్థ నుంచి అసలు కిందకు దిగవు. కానీ భావకవిత్వం అస్పృశ్యన్ని, అంతరాని వాడికి గొల్లవానికి ఇతర సామాజిక శ్రమ చేసే కులాల వారికీ కావ్య గౌరవం కల్పించింది. అయితే తెలంగాణ భావకవిత్వంలో పాత్రలకి, కులం పేరు కనిపించకపోవడం వస్తువిషయంలో గొప్ప విప్లవమే. ఇదే వస్తునవ్యత. నిజానికి కవిత్వానికి ప్రాణస్పర్శయే ఇతివృత్తం. వస్తువు బాగుంటే శైలి, శిల్పము కాస్త అటుఇటు అయినా కవిత్వంలో లోపమంటూ కనిపించదు. వస్తువును బట్టిఅభివ్యక్తి శైలి ఉంటుంది.

భావకవిత్వాన్ని భావవిప్లవమని పిలవొచ్చా? అంటే పిలవొచ్చు. సాంప్రదాయ సాహిత్యంలో లాక్షణికులు ఏర్పరచిన నియమాల్ని కవి ఉల్లంఘించడానికి ఏ మాత్రం వీలులేదు. కానీ భావకవి కథని పరిత్యజించి అనుభూతినే కావ్య వస్తువుగా మలుచుకున్నాడు. ఇక్కడ కవిత్వానికి అవసరమైన వస్తు, భావ రూప నిర్మాణంలో మార్పు వచ్చింది. ఏ సాహిత్యంలోనైనా ముందున్న కవిత్వం కంటే తరువాతొచ్చే కవిత్వం వస్తువులోను, భావాల్లోను విభిన్నతను ప్రదర్శిస్తుంది. ఇలా భావకవిత్వ ధోరణి సాహిత్యంలో వస్తువులోను, భావాల్లోను సాంప్రదాయక కవిత్వానికి భిన్నమైంది.

కనుకునే వేల్లేరు నారాయణరావు భావకవిత్వమనకుండా భావవిప్లవమన్నారు.త్రిపురనేని మధుసూదనరావు కూడా భావకవిత్వాన్ని భావ విప్లవమనడం ఆమోదయోగ్యమేనని అన్నారు.

■"వస్తువులో, రూపనిర్మాణంలో, అభివ్యక్తిలో భావకవిత్వం విప్లవం తెచ్చిందంటునే మీరు భావకవిత్వాన్ని విప్లవం కాదంటున్నారూ. ఈ మార్పులు నిజంగా మీరు అంగీకరిస్తే భావకవిత్వంలో గుణాత్మకమైన మార్పు

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వచ్చినట్టు అంగీకరించినట్టే" (ప్రసాద్, సి. యస్. ఆర్. చెంచయ్య (సంపా), త్రిపురనేని మధుసూదనరావు సాహిత్య సర్వస్వం. 2 2018: 19)

■ గర్భబంధ ఛందోనియమాల్ని, దీర్ఘ సమాస ప్రబంధ బాహుళ్యాన్ని, అలంకార అడ్డుగోడల్ని బద్దలుకొట్టిన weapon భావకవిత్వం. భావకవులు ఒకరిని మించి మరొకరు సుతిమెత్తని, పదబంధాలతో కావ్యాలను రచించారు.

**తెలంగాణ భావకవిత్వం ఐడెంటిటీ :**

తెలంగాణ ఆధునిక కవిత్వానికి ముఖద్వారజు భావకవిత్వం. ఇక్కడి భావకవిత్వం ఎంత వైభవోపేతమైందో, ఎంత వైవిధ్యమైన ప్రతీకలతో, కొత్త పంథాలను త్రొక్కిందో, నూతన ఆధునిక స్వేచ్ఛాభావజాలానికి ఏ రకంగా చోటునిచ్చిందో, తెలంగాణ భావకవిత్వంలో పుష్కలంగా తెలుస్తుంది. తెలంగాణ భాష, యాసను, సంస్కృతిని, తెలంగాణ మట్టి వాసనను దేదీప్యమానంగా సాహిత్యంలో గౌరవంగా ప్రతిష్టించారు. తెలంగాణలో భావకవిత్వం ఆవిర్భవించడానికి వీలులేదని అపోహపడి, 'భావకవిత్వం పాయగానే' వచ్చిందని, తెలంగాణలో భావకవితా యుగం లేదని, శంకిస్తూ వచ్చారు కొందరు సాహిత్యకారులు. ఇలా భావకవిత్వం లేదని లేవదీయడం, అపప్రచారం చేయడం సాహిత్యనేరం. తెలంగాణలో వెలువడిన భావకవిత్వం “పాయగా కాదు, ప్రవాహంగానే వచ్చింది. భావ కవిత్వం లేదన్న వారికి జవాబుగా 'సామిడి జగన్ రెడ్డి 'తెలంగాణలో భావకవితా వికాసం' అనే గ్రంథాన్ని తీసుకొచ్చారు. దీనితో అనేక వివాదాలకు కత్తెర పడింది. ఆంధ్రాలో భావకవిత్వం 1910లో మొదలై, 1940 ఆగిపోయింది. అయితే తెలంగాణలో 1940 లో ఆగిపోలేదు. అభ్యుదయ కవిత్వానికి పోటీచ్చి, మళ్ళీ 1948 నుండి 1966 వరకు భావకవిత్వ ప్రవాహం కొనసాగింది. 1) 1900 నుండి 1943 వరకు ఒకదశ, 2) 1948 నుండి 1966 దాకా రెండోదశ. ఇలా రెండు దశలుగా భావకవిత్వం వచ్చిందని 'సామిడి జగన్ రెడ్డి తన 'తెలంగాణలో భావ కవితావికాసం' పరిచయంలో పేర్కొన్నారు. తెలంగాణలో భావకవిత్వం ఆలస్యంగా ప్రచారంలోకి వచ్చినప్పటికీ, తర్వాత పుంజుకున్న తీరు కన్పిస్తుంది. సురవరం ప్రతాపరెడ్డి 'గోలకొండ కవుల సంచిక (1934)లో అనేక భావ కవిత్వాన్ని ప్రచురించారు. అనుముండ్ల భూమయ్య 'తెలంగాణ భావ విపంచిక' గ్రంథంలో భావకవుల గూర్చే చర్చించారు. ఇవేం పరిశీలించకుండా భావకవిత్వం లేదనడం శోచనీయం. సాహిత్యంలో అపప్రచారాలు చొరబడకూడదు. వివాదాలుండకూడదు. ఈ రకమైన ధోరణి కొనసాగితే సాహిత్య ప్రమాణాలు విలువలేనివై విధ్వంసకరంగా తయారవుతాయి.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఇక్కడ గమనించాల్సిందేమిటంటే తెలంగాణలో ఉబికి వచ్చిన భావకవిత్వం వేరు. సీమాంధ్రలో వచ్చిన భావకవిత్వం వేరు. అక్కడి సాహిత్య ప్రమాణాలతో ఇక్కడి సాహిత్యాన్ని బేరీజు వేయకూడదు. భాష ఒక్కటైనంత మాత్రాన కవిత్వం ఒకేరకంగా ఉండదు కదా! భాష ప్రాంతాన్ని బట్టి మారుతుంది. ఒక ప్రాంతానికి భౌగోళికస్వరూపం ఎట్లైతే ఉంటుందో? అట్లనే కవిత్వానికి కూడా భౌగోళిక స్థానికత ఉంటుంది. కోస్తాంధ్ర భావకవిత్వం మీద ఇంగ్లీషు,సంస్కృత భాష సాహిత్యాల ప్రభావం ఉంటే తెలంగాణ భాష, యాస మీద ఉర్దూ, పార్శీ ప్రభావం కనిపిస్తుంది. ప్రాంతేతరులు ప్రామాణిక భాషపేరుతో వాళ్ల భాషని మనపై రుద్దే ప్రయత్నం చేశారు. ఇంకా తెలంగాణ భాషను అవహేళన చేయడం, గేలి చేయడం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడ్డారు. కోస్తాంధ్ర ప్రాంతం, తెలంగాణలో కంటే ముందే ఆధునికతని అవగాహన చేసుకోవడానికి తోడ్పడిన, ఇంగ్లీషు విద్య వంటి సంస్కరణ ఫలితాల్ని ముందుగానే రుచిచూసింది. ■"భావకవిత్వయుగం ఆంగ్లకవితా ప్రభావంతో ఆంధ్ర ప్రాంతంలో ప్రారంభమైనట్టు తెలంగాణలో తక్కువ. ఉర్దూ, పారశీక కవితలు ఇక్కడి కవులలో నూతన ఉత్తేజాన్ని కలిగించలేదు. ఆంధ్ర ప్రాంతంలోని భావకవిత్వయుగం వలె నూతనోద్యమాని ప్రారంభింపజేయలేడు ." (దాశరథి. ఆంధ్రవారపత్రిక స్వర్ణోత్సవ సంచిక: జనవరి 14, 1959)

■ తెలంగాణ విషయానికి వస్తే సుదీర్ఘకాలంగా ఫ్యూడల్ శక్తుల అరాచకాలను, దొరల పెత్తనాన్ని, జాగీర్దార్ల దౌర్జన్యాలని భరిస్తూ, పాశవిక పటేండ్ల పాలనలో తెలంగాణ మగ్గిపోయింది. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఈ ప్రాంత కవులకు చదువుకున్నప్పటికీ కావ్యం అచ్చువేయలేకపోయారు. అయినప్పటికీ వ్యవసాయ పనులు చేస్తూ, కాస్తో కూస్తో అక్షరాలు నేర్చి కవిత్వ దీపాన్ని ముట్టించారు. సామాజిక ఉద్యమాలు చేస్తూనే సాహిత్య సృష్టి సాగించిన కవులు తర్వాతి కాలంలో ఊళ్ళల్లో నుండి బయటపడి చదువుకున్న కవులు భావకవిత్వానికి అంకురార్పణ చేశారు. కాస్త ఆలస్యమైనప్పటికీ కవిత్వం రాకుండా ఉండలేదు. అయితే తెలంగాణ భావకవిత్వానిది ఎప్పటికీ వైవిధ్యమైన నడకే. అది వస్తువులోనూ,అభివ్యక్తిలోనూ, శైలి శిల్పాల్లోనూ, ఆ డిఫరెన్స్ స్పష్టంగా కనిపిస్తుంది. తెలంగాణ భావకవిత్వం మతతత్వాన్ని మంట గలిపింది. అంటరాని తనానికి అగ్గిపెట్టింది. మనిషి స్వేచ్ఛకు రెక్కలు తొడిగింది. వస్తువుకి కొత్త డైరెక్షన్ నేర్పింది.

తెలుగులో తొలి "ఎలిజీ" 1910లో రావిచెట్టు రంగారావు చనిపోయినప్పుడు, మైలవరపు నరసింహశాస్త్రి రాసిన ఎలిజీ మొదటిదని సుంకిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తొలి స్మృతికావ్యం 'ఉదయలక్ష్మి' కరుణశ్రీ 'పుష్పవిలాపం' 1932లో వచ్చింది. కాని దానికంటే ముందే 1927లో సుజాత పత్రికలో 'సుమవిలాసం' పేరుతో కోదాటి రామకృష్ణారావు కవిత్వం అచ్చయింది. తెలంగాణ భావకవిత్వంలో తమ గ్రామీణ ప్రజల, తాత ముత్తాతల భాషను నెమరువేసుకున్నారు. సురవరం ప్రతాపరెడ్డి 'ప్రణయిని

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ప్రార్థనము'లో పాలమూరు పటేండ్ల బాష, వెట్టి వాని పాట వంటి కవిత్వాలలో తెలంగాణ ప్రజల వ్యావహారిక బాషను, నుడికారాన్ని వాడిన తీరు కనిపిస్తుంది. గంగుల శాయిరెడ్డి తెలంగాణ రైతుల జీవితాన్ని సమగ్రంగా చిత్రీకరించారు. పస్పుల కోవూరు భరతయ్య , వెల్దుర్తి మాణిక్యారావు, కోదాటి రామకృష్ణారావు, వంటివారు ప్రకృతి కవిత్వాన్ని రాశారు. ఋష్ఖాన్ పేట రత్నమ్మ, పులిజాల వెంకట రంగారావు, చాట్రాతి లక్ష్మీ నరసమాంబ వంటి వాళ్ళు సంఘసంస్కరణ కవిత్వం రాశారు. సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు ముస్లింకవి సయ్యదలి వంటి వారు ప్రణయ కవిత్వాన్ని అల్లినారు. భక్తి కవిత్వాన్ని రాసిన వారిలో ముద్దు బాలంభట్టు, శ్రీపతి సత్యనారాయణ శాస్త్రి, కొండపల్లి రామచంద్రావు, యం. వై. జీవరత్నం (జీసస్ మీద) అహమ్మదుద్దీన్ ఖాజా (అల్లా మీద) కవిత్వం రాశారు. ఇలా అన్ని బావకవిత్వ శాఖలను చేపట్టారు. అటు దుఃఖాన్ని, ఇటు ఉరకలు వేసే ఉత్సాహాన్ని సమాపాల్లో రికార్డు చేశారు. తెలంగాణ భావకవిత్వంతో ప్రయాణిస్తున్నప్పుడు కవి పొందిన అనుభూతిని ఆయా సందర్భాల్లో కవితోపాటు పాఠకుడు సమానుభవం పొందుతాడు. తెలంగాణలో భావకవిత్వాన్ని ప్రచారం చేసిన పత్రికలో చెప్పుకోదగినవి భావకవిత్వంలో భాగమైనవి.రెండు. 1926లో ప్రారంభమైన గోలకొండ పత్రిక, 1927లో సుజాత పత్రికలు వేదికగా నిలిచాయి.

**తెలంగాణ భావకవిత్వం పదవివరణ:**

రాయప్రోలు సుబ్బారావు కావ్యాల్లో 'భావపదం', 'బావగీతము', అని తొలిసారిగా వాడారు. ఆ తరువాత విశ్వనాథసత్యనారాయణ 'గిరికుమారుని' ప్రేమగీతముల్లో, కృష్ణశాస్త్రి "ఊర్వశి" లో బావగీతము' అనే పదాలు ప్రయోగించారు. బావకవిత్వాన్ని రాయప్రోలు సుబ్బారావు "అభినవకవిత్వం" అనీ, కృష్ణశాస్త్రి "కాల్పనిక కవిత్వం" అని దువ్వూరి రామిరెడ్డి "గీత కవిత్వం" అనీ, నోరి నరసింహశాస్త్రి "నవ్య కవిత్వం అని పిలిచారు. అయితే తెలంగాణకు చెందిన కవులు కూడా భావకవిత్వాన్ని వివిధ పేర్లతో ప్రయోగించారు. కాని ఇంత వరకు అవి ఎక్కడ రికార్డ్ కాలేదు. బూర్గుల రామకృష్ణారావు "ప్రణయ సంక్షోభము"లో "బావగీతి" అనీ, అజ్మతుల్లా 'బావకవిత' అనీ, గవ్వా అమృత్ రెడ్డి "నిర్వేదము" లో "భావలోకపు ప్రేమ రాజ్యము" అని, బుక్కపట్టణము తిరుమల నరసింహాచార్యులు "కన్నీరు" లో "బావగీతం" అని, దామరాజు వేంకటరమణ మూర్తి 'ప్రేమగానము' 'ప్రేమగీతం' అని ఉపయోగించారు. మాముసూరు నాగభూషణరావు 'ప్రేమాంజలి'లో ప్రేమగీతం' అని, తమ కావ్యాల్లో భావకవిత్వాన్ని వివిధ పేర్లతో పిలిచారు. తెలంగాణ భావకవులంతా వస్తు, భావ రచనలో భావాన్ని ఎక్కువ జోడించిచెప్పారు. అందుకే భావ గీతం, ప్రేమగీతమంటూ పిలిచారు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

"భావ

కవిత్వమను పదమును గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఆంధ్రపత్రిక సహాయసంపాదకులుగా ఉన్నప్పుడు సృష్టించినని డా. గిడుగు సీతాపతిగారు తమ 'History of Telugu Literature (Part II)లో వ్రాసిరి" (నారాయణరెడ్డి, సి. ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు: ప్రయోగములు. 1967:302)■ గాడిచర్ల హరిసర్వోత్తమరావు భావకవిత్వం అని వాడినతరువాత అందరూ "భావకవిత్వం " అని పిలవడం మొదలు పెట్టారు.

తెలంగాణ

**భావకవిత్వం-వస్తు, భావ, శైలిలో కొత్తదనం:**

ఆధునిక ప్రపంచంలో సాహిత్యం తప్పనిసరిగా, సమకాలీన దృక్పథాన్ని కలిగి ఉండటం అవసరం. భావకవిత్వం ఆధునిక ప్రక్రియ, అలాంటప్పుడు కవి ఆధునిక భావజాలం కలిగిఉండటం సహజం. కవి ఆధునికుడైనప్పుడు అతడి ఆలోచనలు సిద్ధాంతాలు ఆధునికం కాకుండా పోతాయా! పాత వస్తువు (ఇతివృత్తం), పాత పదజాలం పట్ల విముఖత చూపించడం కొత్త వ్యక్తీకరణలను సాహిత్యంలో చూపించాలనుకోవడం ఆధునిక కవిత్వవసరం. ఉత్కృష్ట సాంప్రదాయ వస్తువు నుండి మోజు దులిపేసుకుని, ప్రజాస్వామ్య ఆలోచనలకు తావునిచ్చారు. ప్రాచీన సాహిత్యంలో, ఆయా కాలాల్లో ప్రాబల్యం వహించిన వస్తువు ఇప్పుడు ఉండదు. వస్తువును ఎన్నుకోవడంలో మార్పు వచ్చింది. ఇక వస్తువు మారినప్పుడు శైలి మారకుండా ఉండదు కదా! కవి కాల్పనిక జీవి. కల్పనలు జోడించి చెప్పడం వీరి మౌలిక లక్షణం. ఎప్పుడైతే ఆధునిక సాహిత్యం మొదలైందో అప్పుడే సాహిత్య వస్తువు ఎక్కడో కాదు మనిషేనని తెలిపోయింది. అప్పుడు సొంత ఆలోచనల్ని, అనుభూతుల్ని, సమకాలీన వాస్తవిక జీవితాన్ని కవిత్వాద్దంలో బోర్లించారు.

పెద్దన మనుచరిత్రలో కావ్య నాయకుడు బ్రాహ్మణుడు, వరూధిని వేశ్య, స్వరోచి క్షత్రియుడు. ఇలా ప్రాచీన సాహిత్యాన్నంతా తిరగేస్తే నాయకులు ధీరోదాత్త, ధీరశాంత, ధీరలలితుడు వంటి వాళ్లే హీరోలుగా కనిపిస్తారు. కాని శూద్రులు, కాయకష్టం చేసుకునే బతికే శ్రమజీవులు, ప్రబంధ సాహిత్యంలో నాయకులుగా ఉన్నట్లు దాఖలాలేం లేవు. కనిపించవు.

ప్రబంధయుగంలో పింగళి సూరన కొంచెం ధైర్యం చేసి, 'కళా పూర్ణోదయం' వంటి వినూత్నమైన కల్పిత ప్రబంధం రాయడానికి పూనుకోవడం సాహసమేనని చెప్పాలి. ఇందులో సుగాత్రి శాలీనుల వంటి సాంఘిక కథలో పాత్రలన్నీ అగ్రకులస్థులవే. ప్రబంధ సాహిత్యంలో పాత్రలన్నీ చాతుర్వర్ణ వ్యవస్థ పరిధి దాటి కిందకు దిగవు. కానీ తెలంగాణ భావకవిత్వంలో అట్లాకాదు. భావకవిత్వంలో ప్రాచీన వారసత్వ

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఛాందసభావాలనుండి బయటపడి, పాత్రలకు కులం పేరు, మతం, పేరు పెట్టకపోవడం గమనార్హం. ఇంగ్లీష్ విద్య సంఘసంస్కరణ ఉద్యమాల పుణ్యమా అని హైందవ సంప్రదాయాలను నిరాకరించడం, కులం, మతం వంటి కట్టుబాట్లను భావకవులు పూర్తిగా తెంపుకున్నారు. తెలంగాణ భావకవితోద్యమంలో కులబేదాలను నిరసించి కొత్త చైతన్యాన్ని ఆహ్వానించారు. సురవరం ప్రతాపరెడ్డి, "ప్రేమార్పణము" (1931)లో ముస్లిం పాదుషా కూతురు గొల్లవాన్ని ప్రేమిస్తుంది. సుల్తాను కోపంతో ఆ యాదవుడిని చంపేస్తాడు. ప్రియురాలు అతడి మీద తీవ్రమైన ప్రేమతో రాజ్యభోగాలు, సర్వసౌఖ్యాలను విడిచి, చనిపోయిన ప్రేమికుడి మాటకోసం గొర్రెలు కాస్తుంది. ఏ ప్రలోభాలకు లొంగని ఆదర్శప్రేమతత్వాన్ని కవిత్వంలో నడిపించాడు సురవరం ప్రతాపరెడ్డి. అయితే అనుభూతిని అభివ్యక్తం చేయడంలోనే వస్తువు సార్ధకత అర్ధమవుతుంది. అలా వస్తువును బట్టి వర్ణనలు మెరుస్తాయి. మునుపటి కావ్యాల్లో వస్తువు అగ్రకులస్థులు. ఇప్పుడు సామాన్యమైన మనిషే కావ్య వస్తువు. ఇక్కడ గొల్లవాడికి కావ్యగౌరవం దక్కింది. ఇలా అస్పృశ్యులు కావ్య గౌరవం పొందడమే సాహిత్యంలో వస్తునవ్యత. దువ్వూరి రామిరెడ్డి 'కృషీవలుడు' , "పింగళి -కాటూరి" జొన్నచేను, మొదలైన ఇతివృత్తాలు తీసుకుంటే తెలంగాణ నుండి "గంగుల శాయిరెడ్డి" "కాపుబిడ్డ" ఆకెళ్ల సుబ్రహ్మణ్యకవి "కష్టజీవి" వంటి పల్లెటూరి రైతు జీవితాన్ని, కావ్య వస్తువుగా స్వీకరించారు. వస్తువుని, భాషని కొత్త డైరెక్షన్ ట్రెండ్ గా నడిపించింది.

**ముగింపు**

భావకవిత్వం

కవిత్వానికి వస్తువు, భావం రెండింటిలో భావం ఉన్నతమైనదిగా చెప్పుకోచారు కవులు. ప్రాచీన పురాణ కావ్యాలు వస్తు ప్రధానములు. ఇవి కేవలం కథను చెప్పాయి. ఖండకావ్యములు భావ ప్రధానములు. ఇక్కడ భావకవికి కథతో పనిలేదు. అనుభూతిని కవితగా పాడుకున్నాడు. ఆత్మానుభూతి ద్వారా చూసిన వస్తువును, ఊహలతో అందంగా పోల్చాడు.■ "వస్తుపరమైన భావపరమైన నిగళాలను త్రెంచివేసి, పాఠకులకు అందుబాటులో ఉండే శైలిలో, భాషలో కళ సృష్టి చేసి, తన ప్రేరణను అనుభూతిని కవితా రూపంలో పాఠకులకు నేరుగా అందించడమే భావకవితా ఉద్యమం ముఖ్య లక్ష్యం" . (రంగనాథాచార్యులు, కె.కె. (సంపా) ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు, 1982:27)■ శైలిలో, భాషలో ఒక కొత్త సంచలనాన్ని సృష్టించారు వీళ్ళు. ఊపిరాడక అడుగుంటుకుపోయిన తెలంగాణ భాషని, యాసని తమకావ్యాల్లో గౌరవంగా వాడారు. ప్రజలకు అర్థంకాని యమక శ్లేష అలంకారాలకు గుడ్ బై

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

చెప్పారు. సుకుమారమైన పదాల లాలిత్యం, మాధుర్యం చిలకే పదబంధాలతో, అందంగా కవిత్వం అల్లారు. శైలి సరళంగా ఉంటే ప్రజలకి ఇంకాస్త దగ్గరవుతుంది కవిత్వం. భావకవులు అదే చేశారు. ప్రాచీనానికి చికిత్స చేశారు. తెలంగాణ భావకవిత్వం శీర్షిక నుండే మొదలవుతుంది. శీర్షికలు కవిత్వస్థాయిని పెంచుతాయి. ఎదలోపలి నుండి ఉదయించిన దిగులు వెదల సంతోషానుభూతుల పొంగు భావకవిత్వం. భావకవుల గుండె చప్పుళ్ల స్టెతస్కోప్ (Stethoscope), భావ కవిత్వం.

**ఉపయుక్త గ్రంథసూచి:**


చంద్రశేఖర్ రెడ్డి, రాచపాళెం. 'ఆధునికాంధ్ర కవిత్వం ఉద్యమాలు-సందర్భాలు' .

జగన్ రెడ్డి, సామిడి. 'తెలంగాణలో భావకవిత్వ వికాసం' . హైదరాబాద్: తెలంగాణ సాహిత్య అకాడమి. 2017

జగన్నాథాచార్యులు, వానమామలై. 'రైతు రామాయణం' . హైదరాబాద్: స్వీయ ముద్రణ. 1980.

నారాయణరెడ్డి. సి. 'ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు: ప్రయోగములు' . హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1977.

నారాయణరావు, వెల్చేరు. 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' . హైదరాబాద్: తానా ప్రచురణలు. 2008.

ప్రతాపరెడ్డి, సురవరం. 'గోలకొండ కవుల సంచిక' . హైదరాబాద్: స్వీయ ముద్రణ 1934.

భూమయ్య, అనుమాండ్ల. 'తెలంగాణ భావ విపంచిక' . వరంగల్లు: శ్రీ మనస్విని ప్రచురణలు. 2013.

మాధవ శర్మ, పాటిబండ్ల. 'ఆధునికాంధ్ర భావకవిత్వం' . హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం. 2012.

యాదగిరి. కె. (సంపా) 'తెలుగులో కవితోద్యమాలు' . హైదరాబాద్: తెలుగు అకాడమి. 2016.

రంగనాథాచార్యులు, కె. కె. 'తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు' . హైదరాబాద్: ఆంధ్ర సారస్వత పరిషత్. 2015.

రామకోటి శాస్త్రి, కేతవరపు. 'ఆధునిక తెలుగు సామాజిక కవిత్వ ఉద్యమాలు' . వరంగల్లు: జిజ్ఞాస ప్రచురణలు. 2002.